ఏర్పాటట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, పోలీస్ అధికారులు

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

కోల్‌సిటీ, అక్టోబర్ 11: గోదావరిఖని జేఎల్ఎన్ స్టేడియంలో దసరా వేడుకలకు సంబంధించిన ఏర్పాట్లను శుక్రవారం సాయంత్రం రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ పరిశీలించారు. స్థానిక మేయర్ అనిల్‌కుమార్, సింగరేణి ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్‌లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఒక్కరోజులోనే ఏర్పాట్లను పూర్తి చేయడంపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే శనివారం సాయంత్రం జరిగే వేడుకలకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా స్టేడియంలో తాగునీటి వసతి, అత్యవసర ఆంబులెన్సు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే అవాంఛనీయ సంఘటనలు, తొక్కిసలాటలు జరగకుండా పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేయాలని కోరారు. వేడుకలు ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగర ప్రజలు కూడా అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఆయన వెంట కార్పొరేటర్ పెద్దెల్లి ప్రకాశ్, అధికారులు ఉన్నారు.

దేవీ నవరాత్రి ఉత్సవాల్లో ఎమ్మెల్యే అన్నదానం

గోదావరిఖని, అక్టోబర్ 11: సింగరేణి ఆర్జీ-1 జీడీకే 11 ఇంక్లైన్‌లో ఏర్పాటు చేసిన దేవీ నవరాత్రి ఉత్సవాల్లో శుక్రవారం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. అంతకుముందు అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం చేసి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు సమస్యల పరిష్కారానికి కృషి చేయను న్నట్లు తెలిపారు. ఇక్కడ కాంగ్రెస్ నాయకులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు.

గోతులు.. ప్రమాదాలకు నెలవులు

జూలపల్లి, అక్టోబర్ 11 : జూలపల్లి, కుమ్మరికుంట, అబ్బాపూర్, వడ్కాపూర్ గ్రామాల్లో ప్రధాన రహదారులపై ఏర్పడిన గొయ్యిలు ప్రమాదకరంగా మారుతున్నాయి. కల్వర్టులపై గొయ్యిలు గమనించక వాహనదారులు ప్రమాదాలు కొనితెచ్చుకుంటున్నారు. అటు వైపు వెళ్లే ప్రయాణికులు గొయ్యిలో పడి తీవ్రంగా గాయపడిన సందర్భాలున్నాయి. స్థానికులు ప్రమాదాల నివారణ కోసం తాత్కాలికంగా గోతులను పూడ్చుకుంటున్నారు. ఇటీవల కుమ్మరికుంట గ్రామానికి చెందిన పూదరి మల్లేశం, ఆవుల స్వామి అనే వ్యక్తులు జూలపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు సమీపంలో తారురోడ్డుపై గోతులను తప్పించబోయి తీవ్ర గాయాలపై ఆసుపత్రి పాలయ్యారు. పాత కాలం నాటి కల్వర్టులు కురిసిన వరుస వర్షాలకు దెబ్బతింటున్నాయి. ఆర్‌ఆండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల అధికారులు శాశ్వత పనులు చేయించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే గొయ్యిలు పూడ్చివేయించి ప్రమాదాలకు చెక్ పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డుపై ఏర్పడిన గుంత

దుర్గామాతకు పూజలు

కోల్‌సిటీ, అక్టోబర్ 11:మధ్యప్రదేశ్ ప్రిన్సిపల్ సెక్రెటరీ పరికిపండ్ల నరహరి శుక్రవారం గోదావరిఖనికి వచ్చారు. స్థానిక ఎల్.బీ నగర్‌లోని దుర్గామాత మండపంలో అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ ఫౌండేషన్ సభ్యులతో కలిసి స్థానికంగా చేపడుతున్న సేవా కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆలయ ఫౌండేషన్ సభ్యులు, పలువురు ఉన్నారు.

దసరా వేడుకలకు అంతా సిద్ధం

- ఖని స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి
- జబర్దస్త్ నటీ నటులతో ప్రత్యేక ఈవెంట్స్
- సింగరేణి, ఎన్టీపీసీ సంస్థల భాగస్వామ్యం

గోదావరిఖని జేఎల్ఎన్ స్టేడియంలో పూర్తయిన దసరా వేడుకల ఏర్పాట్లు

కోల్‌సిటీ, అక్టోబర్ 11: దసరా వేడుకలకు అంతా సిద్ధమైంది. రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని జేఎల్ఎన్ స్టేడియంలో వేడుకలకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. జబర్దస్త్ షో నటీనటులు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా కనిపించనున్నారు. కాగా, రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి దాదాపు 50వేల చిలుకు ప్రేక్షకులు వేడుకలను తిలకించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. రావణ సంహారం, లేజర్ షో, క్రాకర్స్‌తోపాటు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించనున్నారు. ఎన్టీపీసీ, సింగరేణి సంస్థల భాగస్వామ్యంతో నగర పాలక సంస్థ ఏర్పాట్లు పూర్తి చేసింది. శనివారం సాయంత్రం 5 గంటల నుంచి అర్ధరాత్రి వరకు వేడుకలు జరగనున్నాయి. ఇందుకోసం నగర పాలక అధికారులు ప్రత్యేక వాహనాల ద్వారా శుక్రవారం పారిశ్రామిక ప్రాంతంలో చాటింపు వేయించారు. ఎన్టీపీసీ సంస్థ ఈ వేడుకలకు రూ.25లక్షలు సమకూర్చుతుంది. మిగతా ఏర్పాట్ల బాధ్యతలన్నీ సింగరేణి సంస్థ తీసుకున్నది. ట్రాన్స్‌కో ద్వారా ప్రత్యేకమైన లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తున్నారు. ప్రేక్షకులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకంగా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. వేడుకలు జరిగే ప్రాంగణానికి సమీపంలో వీఐపీ గ్యాలరీని ఏర్పాటు చేశారు. ఏటా మున్సిపల్ కార్పొరేషన్ సాధారణ నిధుల నుంచి దసరా వేడుకలు నిర్వహించేది. ఈయేడు బడ్జెట్ కొరత కారణంగా రామగుండం ఎమ్మెల్యే చొరవ తీసుకొని సింగరేణి, ఎన్టీపీసీ సంస్థల సహకారాన్ని కోరగా, ఆయా పరిశ్రమలు సహకారం అందిస్తున్నారు. గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్ సూచనల మేరకు వన్ టౌన్ సీఐ ఇంద్రసేనా రెడ్డి బందోబస్తు చర్యలను పరిశీలించారు. జబర్దస్త్, శ్రీదేవి డ్రామా కంపెనీ షోల కళాకారులు భవాని, సుడిగాలి సుధాకర్, పటాస్ ప్రవీణ్, శాంతి స్వరూప్ తదితరులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఉండనున్నాయి.

'సింగరేణి భవిష్యత్ ప్రణాళిక'లో మంత్రి

మంథని : దుర్గామాత మండపంలో భక్తులతో మంత్రి శ్రీధర్‌బాబు

రామగిరి, అక్టోబర్ 11: సింగరేణి సంస్థ ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు, స్థితిగతులు, ఉజ్వల సింగరేణి కోసం రూపొందిస్తున్న భవిష్యత్ ప్రణాళికలపై ఉద్యోగులకు పూర్తి స్థాయి అవగాహన కల్పిస్తూ పనితీరు మెరుగుపర్చాలన్న ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం అన్ని ఏరియాలలో శుక్రవారం సామూహిక విందు భోజనం ఏర్పాట్లు చేపట్టింది. దీనిలో భాగంగా ఆర్జీ-3లోని ఓసీపీ-1,2, సీహెచ్‌పీ, కమ్యూనిటీ హాలులో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఓసీపీ-2లో నిర్వహించిన సామూహిక విందు భోజన కార్యకమంకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రిశ్రీధర్‌బాబు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ అభివృద్ధితోపాటు ఉద్యోగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తుందన్నారు. 2023-24లో లాభాల వాటా ఉద్యోగులకు పంచడం తోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులకు కూడా రూ. 5వేలు బోనస్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు మాట్లాడుతూ గత సంవత్సరం సమష్టి కృషితో నిర్దేశించిన లక్ష్యంను సాధించినందుకు ఉద్యోగులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్ ప్రణాళికలకు అనుగుణంగా ఉద్యోగులు తమ పనితీరును మరింత మెరుగుపర్చుకోకపోతే సంస్థ మనుగడ ప్రమాదంలో పడుతుందన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు వైవి రావు, కోట రవీందర్‌రెడ్డి, రామచంద్రా రెడ్డి, ఎస్ఓటు జీఎం రఘుపతి, ఇన్‌ఛార్జి ప్రాజెక్టు అధికారి రాజశేఖర్, ఐఈడీ డీజీఎం చంద్రశేఖర్, మేనేజర్ కేవీ రామారావు, ఇంజనీరు నాగరాజు, సుదర్శనం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలకు పరామర్శ

ముత్తారం, అక్టోబర్ 11: మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తూటి రఫీ తండ్రి బుచ్చయ్య ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని, అలాగే అమ్ము పెద్ద రవి తండ్రి పెద్ద రాయమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పరామర్శించారు. ముందుగా మృతుల చిత్ర పటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఇక్కడ మాజీ జడ్పీటీసీలు నాగినేని జగన్ మోహన్ రావు, చొప్పరి సదానందం, పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, బీసీసెల్ మండల అధ్యక్షుడు గాధం శ్రీనివాస్ , కోల విజయ్ , తాటిపాముల శంకర్ , కేవీ చారి, వాజీద్ పాషా, మద్దెల రాజయ్య,అల్లం కుమారస్వామి పాల్గొన్నారు.

మాజీ వైస్ఎంపీపీ కుటుంబానికి పరామర్శ

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 11 : ఉమ్మడి కమాన్‌పూర్ మండల మాజీ వైస్ ఎంపీపీ బెల్లంకొండ విజేందర్‌రెడ్డి కుటుంబాన్ని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శుక్రవారం రాత్రి పరామర్శించారు. గత 8రోజుల క్రితం ఆయన తల్లి అమ్మాయి (84) అనారోగ్యంతో మృతి చెందింది. దీంతో 18వ డివిజన్‌లో హనుమాన్‌నగర్ నివాసం ఉంటున్న ఆయన ఇంటికి శ్రీధర్‌బాబు వెళ్లి పరామర్శించి ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట పార్టీ జిల్లా ఉపాధ్యాక్షులు మారెల్లి రాజిరెడ్డి, కార్పోరేటర్ శంకర్‌నాయక్, గుండేటి రాజేశ్, గాదే సదానందం, చాట్ల సదానందం, జక్కుల దామోదర్‌రావు, దుర్గాప్రసాద్, ఆకుల రాజిరెడ్డి, చక్రపాణి, కొత్త సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంథని, అక్టోబర్ 11: స్థానిక శ్రీ మహాలక్ష్మి దేవాలయంలో శ్రీ మహాలక్ష్మి అమ్మవారిని, శ్రీ లలితమ్మ వారి దేవాలయంలో లలిత అమ్మవారిని శుక్రవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు దర్శించుకున్నారు. పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా గాంధీచౌక్‌లో భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో ఏర్పాటు శ్రీదుర్గామాత విగ్రహాన్ని సైతం ఆయన దర్శించుకొని పలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా, సుఖః సంతోషాలతో జీవించాలని అమ్మవార్లను మనసారా వేడుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు ఆలయాల వద్ద, దుర్గామాత మండపం వద్ద శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలున్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మహేశ్ కుటుంబానికి సాయం అందజేస్తున్న మిత్రులు

బాల్యమిత్రుడికి ఆపన్న హస్తం

జూలపల్లి,అక్టోబర్ 11 : జూలపల్లిలో బాల్యమిత్రుడి కుటుంబానికి తోటి మిత్రులు అండగా నిలిచారు. నిరు పేదరికంలో కొట్టుమిట్టాడుతున్న కుటుంబానికి ఆపన్నహస్తం అందించి మేమున్నామని భరోసా కల్పించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2003-2004 మధ్య పదో తరగతి దాకా వారంతా కలిసి మెలిసి చదువుకున్నారు. ఈ క్రమంలో తోటి మిత్రుడు దీకొండ మహేశ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. చిన్ననాటి మిత్రుడి కుటుంబం పడుతున్న కష్టాలకు చలించిపోయి ఆ పూర్వ విద్యార్థులు తలాకొంత వేసుకుని రూ.40 వేలు జమ చేసుకున్నారు. ఆ సొమ్ముతో మృతుడు మహేశ్ కూతురు రిశిత భవిష్యత్ కోసం పోస్టాఫీస్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్ భార్య దీకొండ అరుణ ఆ బాల్యమిత్రులకు కృతజ్ఞతలు తెలిపింది. కార్యక్రమంలో కొప్పుల మహేశ్, అమరగాని శ్రీనివాస్‌గౌడ్, బ్మొనవేని సతీశ్, చుక్క స్వామి, మల్లెత్తుల సంతోశ్, నిట్టు స్వామి, కొమ్ము సతీశ్ పాల్గొన్నారు.

జీడీకే 2, 2ఏ గనుల్లో జీఎం సమావేశాలు

గని సమావేశంలో మాట్లాడుతున్న ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్

గోదావరిఖని, అక్టోబర్ 11: సింగరేణి ఆర్జీ-1 జీడీకె 2, 2ఏ గనుల్లో శుక్రవారం స్థానిక సింగరేణి జీఎం డీ లలిత్‌కుమార్ మన సంస్థ మన గని, మన బాధ్యతలు వివరించే మల్టీ డిపార్ట్‌మెంట్ సమావేశం నిర్వహించారు. ఉత్పత్తి ఉత్పాదకత, నాణ్యత రక్షణ, రవాణా గురించి జీఎం అవగాహన కల్పించారు. ఇక్కడ ఎస్ఓటూ జీఎం రామ్మోన్‌రావు, అధికారులు ఆంజనేయులు, సాయిప్రసాద్, పీ రమేశ్, రమేశ్‌బాబు, కాలనీ మేనేజర్ ఎస్‌కె అల్లావుద్దీన్, సీనియన్ పర్సనల్ మేనేజర్ రవీందర్, నాయకులు మడ్డి ఎల్లయ్య, రంగు శ్రీను, పర్లపల్లి రామస్వామి, తదితరులు ఉన్నారు.

సంస్థ అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకం

హాజరైన అధికారులు

యైటింక్లయిన్‌కాలనీ, అక్టోబర్ 11: సింగరేణి అభివృద్ధిలో కార్మికుల పాత్ర కీలకమని ఓసీపీ-1 ప్రాజెక్టు అధికారి ఎన్. రాధాకృష్ణ అన్నారు. శుక్రవారం ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-1 ప్రాజెక్టు ఉజ్వ ల సింగరేణి...ఉద్యోగుల పాత్ర అనే అంశంపై ఉద్యోగులకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. అతిథిగా పాల్గొని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ప్రారంభించి మాట్లాడారు. సంస్థ అభివృద్ధి చెందినప్పుడే కార్మికుల సంక్షేమం, నూతన గనుల వెలికితీత జరుగుతుందని తెలిపారు. ఉత్పత్తి వెలికతీత క్రమంలో ఉద్యోగులు రక్షణను విస్మరించకుండా విధులు నిర్వహించాలని సూచించారు. సింగరేణిలో ఓసీపీ-1 ప్రాజెక్టు నూరు శాతం లక్ష్యాలను సాధించి ఎన్నో రికార్డులను సాధించిందని గుర్తు చేశారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగులు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు డీటీ రావు, గడ్డం తిరుపతియాదవ్, అధికారులు శ్రీనివాసులు, ఉదయహరిజన్, డీవైపీఎం సునిల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్జీటీ ఉద్యోగం సాధించిన అభ్యర్థికి సన్మానం

పోకల కావ్యను సన్మానిస్తున్న నాయకులు

ధర్మారం,అక్టోబర్11: ధర్మారం మండలం మల్లాపూర్ గ్రామంలో హోటల్ నిర్వహిస్తున్న పోకల వినయ్ సతీమణి కావ్య ఎస్జీటీ ఉద్యోగం సాధించటంతో ఆలిండియా జంజారా సేవా సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు నున్సావత్ భాస్కర్ నాయక్ సన్మానించారు. భర్త వినయ్‌కు హోటల్ నిర్వహణలో సాయం అందిస్తూనే డీఎస్‌సీలో ఉపాధ్యాయ పోస్టుకు కావ్య ఎంపికైంది.దీంతో భాస్కర్ నాయక్ ఉద్యోగం సాధించిన కావ్యతో పాటు ఆమె భర్త వినయ్‌ను ప్రోత్సహించిన ఆమె మామ సాయిబాబాను భాస్కర్ నాయక్ బంజారా సేవా సమితి సభ్యులు,స్థానికులు కలిసి సన్మానించి అభినందించారు. ఇక్కడ భాస్కర్ నాయక్‌తో పాటు అన్నెడ నర్సింహా రెడ్డి,గుమ్మడి శ్రీనివాస్,నున్సావత్ బాలు నాయక్,అజ్మీరా తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమంలో ఎన్టీపీసీ ఆర్ఈడీ

ఎన్టీపీసీని సందర్శించిన ఆర్ఈడీ

జ్యోతినగర్, అక్టోబర్ 11: రామగుండం ఎన్టీపీసీని శుక్రవారం ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌ప్రకాశ్ సదర్శించారు. అనంతరం ఎన్టీపీసీ సీఐఎస్ఎఫ్ బీ టైప్ క్వార్టర్స్‌ను ఆర్ఈడీ ప్రారంభత్సోవం చేశారు. తదనంతరం కాకతీయ ఫక్షన్ హల్‌లో రామగుండం, తెలంగాణ ప్రాజెక్టు ఉద్యోగులతో ఇంటరాక్షన్ సమావేశం నిర్వహించి పలు సంస్కాతిక కార్యక్రమాలను తిలకించారు. ఇక్కడ దక్షణ్ దీపాంజలి మహిళా సమితి అధ్యక్షురాలు మీను బాత్రుకు, దీప్తి మహిళా సేవా సమితి అధ్యక్షురాలు డాక్టర్ చిన్మయి దాస్, ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేదార్ రంజన్‌పాండు, జీఎంలు, ఉన్నతాధికారలు ఉన్నారు.

రక్తదానం చేసిన ఐసీటీసీ కౌన్సిలర్

ఫర్టిలైజర్‌సిటీ, అక్టోబర్ 11: గోదావరిఖని ప్రభుత్వ దవాఖానలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగంలో పనిచేస్తున్న ఐసీటీసీ కౌన్సిలర్ కట్కూరి శంకర్ శుక్రవారం ఓ పెషేంట్‌కు రక్తదానం చేసి తన ఔదార్యంను చాటుకున్నారు. కరీంనగర్‌లోని ఓ ప్రవేటు దవాఖానలో చికిత్సపొందుతున్న తన స్నేహితుడి తండ్రికి వైద్య చికిత్సని మిత్తం రక్తం ఏర్పడగా స్పందించిన కట్కూరి శంకర్ రక్తదానం చేసి స్నేహితుడి తండ్రి ప్రాణాలు కాపాడడంపై దవాఖాన సిబ్బంది, తోటి స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

విజయీభవా..

- నేడు దసరా వేడుకలు..

పెద్దపల్లి కమాన్, అక్టోబర్ 11 : విజయానికి ప్రతీకైన దసరా వేడుకలను జిల్లా ప్రజలు శనివారం జరుపుకోనున్నారు.. తొమ్మిది రోజుల పాటు నిర్వహించుకున్న బతుకమ్మ వేడుకలు గురవారం ముగిశాయి. సద్దుల బతుకమ్మ మరుసటి రోజు విజయదశమి జరుపుకోవడం ఆనవాయితీ వస్తోంది. అయితే ఈ ఏడాది ఎడ రావడంతో శుక్రవారం కాకుండా శనివారం వేడుకలను నిర్వహించుకోవాలని వేద పండితులు చెబుతున్నారు.. దేశంలో అత్యంత ప్రాముఖ్యమైన పండుగ కావడంతో చిన్నా పెద్దా కులాలకతీతంగా వేడుకలను నిర్వహించుకునేందుకు సిద్ధమయ్యారు.. పట్టణాల్లో ఉద్యోగ, వ్యాపారాలు చేస్తున్న వారు, విద్యార్థులు తమ స్వగ్రామాలకు చేరుకున్నారు.. కుటుంబసభ్యులు, బంధుమిత్రులందరూ కలిసి వేడుకలను సంతోషంగా జరుపుకోనున్నారు.. దసరా స్పెషల్ మాంసాహారం, మందు కావడంతో ఇప్పటికే పలువురు మేకలు, మద్యాన్ని కొనుగోలు చేసి ఇంటికి తెచ్చుకున్నారు. పండుగ నాడు పిండివంటలు, వెరైటీ వంటకాలను తయారు చేసేందుకు మహిళలు అన్నీ సిద్ధం చేసుకున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు విందు భోజనాలు చేసిన అనంతరం బంధుమిత్రులందరూ ఒక చోట కలుసుకొని జమ్మి ఆకులు పంచుపెట్టుకుని దసరా శుభాకాంక్షలు చెప్పుకోవడం ఆనవాయితీ. అయితే ఈ ఏడాది ప్రజలు విజయదశమిని మూడు రోజులు జరుపుకుంటున్నారు. గురువారం సద్దుల పండుగ ముగియడంతో కొందరు శనివారం మాంసాహారం తినని వారు శుక్రవారం జరుపుకోగా, మరికొందరు శనివారం, ఇంకొందరు ఆదివారం నిర్వహించుకుంటున్నట్లు ప్రజలు పేర్కొంటున్నారు. పూర్వం రోజుల్లో పండగ ఒక రోజే జరుపుకునే వాళ్లు. కొన్నేళ్లకు రెండు రోజులు జరుపుకుంటుండగా, ఈ ఏడాది ఏకంగా మూడు రోజులు జరుపుకోవడం గమనార్హం.

దుస్తులు అందజేత

జూలపల్లి, అక్టోబర్ 11 : వడ్కాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు జెట్టి ఓదెలుకు దసరా కానుకగా ప్రతి సంవత్సరం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ దుస్తువులు అందజేస్తున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఆయన అనుచరుల ద్వారా దుస్తువులు పంపిచి ఉదారతను చాటుకున్నారు. ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ నాయకులు కన్నం రమేశ్, పుల్లూరి రాజేశ్వర్ రావు, రంగు రాములు, రావుల నర్సింగం, కోటయ్య, బక్కయ్య, తలారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధి శిక్షణ అభ్యర్థులకు అవగాహన

గోదావరిఖని, అక్టోబర్ 11: హైదారబాద్‌కు చెందిన జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి కల్పనకు ఉచిత శిక్షణకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులకు శుక్రవారం సింగరేణి ఆర్జీ-1 జీవీటీసీ వద్ద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీ-1 జీఎం డీ లలిత్‌కుమార్ హాజరై వృత్తి శిక్షణ కోర్సులపై అవగాహన కల్పించారు. శిక్షణలో అభ్యర్థులకు ఉచిత భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులకు ఈ నెల 14న న ఉచితంగా శిక్షణకు ప్రత్యేక బస్సులో హైదరాబాద్‌కు తరలించనున్నట్లు తెలిపారు. ఇట్టి అవకాశంను సద్వినియోగ పరుచుకోవాలని జీఎం కోరారు. ఇక్కడ పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ అధికారి జ్ఞానేశ్వర్, ప్రోగ్రాం మేనేజర్ శ్రీకాంత్, జీడీటీసీ మేనేజర్ అనిల్‌కుమార్, ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ ఉన్నారు.

గణేశ్ మండపం నిర్మాణానికి విరాళం

సుల్తానాబాద్, అక్టోబర్ 11 : మున్సిపల్ పరిధిలోని పూసాల సుభాష్ నగర్‌లో గణేశ్ శాశ్వత మండపం శాశ్వత భవన నిర్మాణానికి మాజీ జడ్పీటీసీ గుర్రాల లావణ్యమల్లేశం రూ. 5వేల విరాళాన్ని కమిటీ సభ్యులకు శుక్రవారం అందజేశారు. గత 40 సంవత్సరాలుగా సుభాష్ నగర్ వాసులు వినాయక వేడుకలను తాత్కలికంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డులో నిర్వహిస్తున్నారని, కమిటి సభ్యులు తీర్మానం మేరకు శాశ్వతంగా మండపాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. స్పందించిన స్థానిక నేత గుర్రాల లావణ్య మల్లేషం విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లి దీవెనలతో నియోజకవర్గ ప్రజలంతా సంతోషంగా ఉండాలని అకాంక్షించారు. ఇప్పటి వరకు గణేష్ వేడుకలను మాత్రమే నిర్వహించినప్పటికీ మొదటి సారిగా సుల్తానాబాద్ పట్టణానికి చెందిన మెర్గు జ్యోతి యాదగిరి దుర్గాదేవి విగ్రహాన్ని అందించడంతో మొట్టమొదటి సారిగా ఏర్పాటు చేయడం అభినందనీయమని, విగ్రహ దాత దంపతులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, భక్తులు తదితరులున్నారు.

సెక్యూరిటీ గార్డు కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం చేస్తున్న తోటి సెక్యూరిటీ గార్డులు

రామగిరి, అక్టోబర్ 11: సింగరేణి ఆర్జీ-3లో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్న వేల్పుల సతీశ్ తండ్రి రాజయ్య ఇటీవల మృతి చెందాడు. తోటి సెక్యూరిటీ సిబ్బంది శుక్రవారం రూ. 12,200 సాయం అందించారు. ఈమేరకు సెక్యూరిటీ అదికారి షరీపుద్దీన్, జూనియర్ ఇన్‌స్పెక్టర్ పుట్టపాక రాజయ్య చేతుల మీదుగా ఈ ఆర్థిక సహాయంను అందజేశారు. కార్యక్రమంలో జమేదారులు రాజేశం, ఓదన్న, సంపత్, ఫిట్ సెక్రెటరీ శ్రీనివాస రావు, నూనె కొమురయ్య, సురేష్, సూపర్‌వైజర్ కలవేన సదానందం, విజయ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గాదేవికి పూజలు

గోపూజ చేస్తున్న భక్తులు

ఓదెల, అక్టోబర్11: ఓదెల మండల కేంద్రంలోని ఒర్రెగడ్డ ప్రాంతంలో మల్లికార్జున యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గోపూజ కార్యక్రమం చేశారు. మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు సాయికుమార్ శర్మ, గ్రామస్థులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

జూలపల్లి, అక్టోబర్ 11 : జూలపల్లిలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రఘువీర్‌సింగ్ దుర్గామాతను దర్శించుకున్నారు. అనంతరం దీక్షపరులకు భోజనం వడ్డించి అన్నప్రసాదం చేశారు. అమ్మవారు మహిషాశురమర్ధిణి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చ